
క్లుప్తంగా

తీరంలో అలల ఉధృతి



మైపాడు బీచ్‌లో కసురుగా ఉన్న సముద్రం

ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు : అల్పపీడన ప్రభావంతో మైపాడు తీరంలో అలల ఉధృతి అధికంగా ఉంది. కోడూరు, వెంకన్నపాళెం తీరంలో సముద్రం 20 నుంచి 30 అడుగుల వరకు ముందుకొచ్చింది. సముద్రం కసురు మీద ఉండడంతో మత్స్యకారులు వేటకు వెళ్లలేదు. వేట సామగ్రిని తీరంలో భద్రపరుచుకున్నారు. కాగా తీరంలో చలిగాలుల తీవ్రత అధికంగా ఉంది.

యూపీఐ మోసగాళ్ల అరెస్ట్

కోవూరు : యూపీఐ నగదు బదిలీల్లో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను కోవూరు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అందుకు సంబంధించిన వివరాలను కోవూరు సీఐ దాసరి వెంకటేశ్వరరావు తన కార్యాలయంలో మంగళవారం విలేకరులకు వెల్లడించారు. బీటెక్ చేసిన పూజిత, మణి కలిసి యూపీఐ మోసాలకు అలవాటు పడ్డారు. ఇలా వారు దాదాపు రూ.50 వేల వరకు మోసాలకు పాల్పడినట్లు సమాచారం. ఇదే క్రమంలో సోమవారం సాయంత్రం కోవురులోని ఆర్కే పెట్రోల్ బంక్ వద్ద రూ.1,300లకు పెట్రోల్ నింపుకొని ఫోన్‌పే చేసినట్లు స్క్రీన్‌షాట్ చూపించారు. అయితే సిబ్బంది అకౌంట్లో పరిశీలించగా నగదు జమ కాలేదని తెలిసింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై రంగనాథ్‌గౌడ్ విచారణ చేసి మంగళవారం నెల్లూరులోని హరనాథపురం సెంటర్లో వారిని అదుపులో తీసుకున్నారు. వారిని విచారించగా నేరం అంగీకరించడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎస్సై రంగనాథ్‌గౌడ్, హెడ్ కానిస్టేబుల్ రషీద్, సిబ్బంది మధు సునీల్ ఉన్నారు.

నేడు తోటపల్లిగూడూరుకు మంత్రి కాకాణి రాక

తోటపల్లిగూడూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం తోటపల్లిగూడూరు మండల పరిషత్ కార్యాలయానికి వస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్ తెలిపారు. హౌసింగ్‌కు సంబంధించి ఎస్టీ లబ్ధిదారులకు అదనంగా రూ.15 వేల చెక్కులను మంత్రి కాకాణి అందజేస్తారన్నారు.

పూజా సామగ్రి వితరణ



మనుబోలు : మండలంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఉన్న గ్రామ దేవతల ఆలయాలకు సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పూజా సామగ్రిని వితరణ చేశారు. వడ్లపూడి, నాయుడుపల్లి, అక్కంపేట, వీరంపల్లి తదితర గ్రామాల్లో పూజా సామగ్రిని ఫౌండేషన్ వారు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కన్వీనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి నిత్య దీపారాధనకు కృషి చేయాలన్నారు.

నేడు రేబాలలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని రేబాల గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం బుధవారం జరుగుతుందని బుచ్చిరెడ్డిపాళెం టౌన్, రూరల్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మల్లారెడ్డి, సతీష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

క్షేత్రస్థాయిలో ప్రతి సమస్యను గుర్తించాలి

- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



పొదలకూరు : సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు సచివాలయం బిట్-3 పరిధిలో మంగళవారం మంత్రి చేతులమీదుగా సంక్షేమ పథకాల బోర్డులను ప్రారంభించి, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజల ఇళ్ల వద్దకు మొక్కుబడిగా వెళ్లకుండా వారితో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. సంక్షేమ పథకాలు అందని వారుంటే అందేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు వాకాటి శివప్రసాద్‌రెడ్డి, ఎస్‌కే మస్తాన్, పులి సురేఖ పట్టణంలోని శ్రీహరి కాలనీకి వెళ్లి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, ఎమ్పీటీసీలు జి.లక్ష్మీకల్యాణి, జి.శ్రీనివాసులు, వాసుదేవరావు, బి.భారతమ్మ, అంజాద్ పాల్గొన్నారు.

జగన్ సర్కారుకు విశేషాదరణ

ముత్తుకూరు : దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారుకు ప్రజల్లో విశేషాదరణ లభిస్తోందని ఎంపీపీ గండవరం సుగుణ, సచివాలయ మండల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ అన్నారు. ముత్తుకూరు-3 సచివాలయంలో మంగళవారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో వారు పాల్గొని, ప్రసంగించారు.



కోవూరు : పార్టీ జెండా ఆవిష్కరణలో నేతలు

ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు-లబ్ధిదారుల బోర్డును ఆవిష్కరించారు. ప్రభుత్వ పథకాలు పొందుతున్న కుటుంబాలు మరో మారు జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎంపీడీఓ లక్ష్మణ కుమార్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, షేక్ నవీద్‌బాషా, సర్పంచ్ బూదూరు లక్ష్మి, నాయకులు ఈదూరు శ్రీనివాసులురెడ్డి, అశోక్‌రెడ్డి, మురాల వెంకటేశ్వర్లు, బైనా రామయ్య పాల్గొన్నారు.

బాపూజీ కలలు సాకారం

కొడవలూరు : బాపూజీ కలలను నిజం చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నేతలు వెల్లడించారు. మండలంలోని నార్తురాజుపాళెం సచివాలయం-2 లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఫ్లెక్సీలో డిస్‌ప్లే చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నార్తురాజుపాళెం-2 సచివాలయ పరిధిలోనే రూ.33.73 కోట్ల అభివృద్ధి, సంక్షేమం జరిగిందని



ఇందుకూరుపేట : కొత్తూరులో..

తెలిపారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ జి.జ్యోతి, జెడ్పీటీసీ పి.సరోజనమ్మ, సర్పంచ్ బి.సుప్రియ, ఎంపీటీసీ సభ్యుడు పి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జి.వెంకటశేషయ్య, సచివాలయాల మండల కన్వీనర్ కె.శ్రీనివాసులురెడ్డి, సచివాలయాల కన్వీనర్లు పి.మధుసూదన్‌రెడ్డి, రాఘవులునాయుడు, పార్టీ నేతలు ఎ.మోహనకృష్ణ, ఎస్.మాణిక్యరావు, జి.జనార్ధన్‌రెడ్డి, బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను సీఎం చేసుకోవాలి

తోటపల్లిగూడూరు : రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే సీఎంగా చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ అన్నారు. మండలంలోని పేడూరు సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జరిగిన అభివృద్ధిని, అమలైన సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని కోరారు. అనంతరం పార్టీ నేతలు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, ఇంటింటికీ వెళ్లి అభిప్రాయ సేకరణ చేపట్టారు. జేసీఎస్ మండల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, స్థానిక నేతలు సనత్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, సామ్సన్ పాల్గొన్నారు.

రేబాలలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని రేబాల-1 సచివాలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీహెచ్ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం మంగళవారం నిర్వహిచారు. తొలుత వైఎస్సార్‌సీపీ జెండా, సంక్షేమ పథకాల బ్యానర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సతీష్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రప్రజలు మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం.శ్రీనివాసులు, పార్టీ నేతలు ఎ.హరిప్రసాద్‌రెడ్డి, పి.నాగసుబ్బారెడ్డి, కె.నిరంజన్‌రెడ్డి, ఎల్.మస్తానయ్య పాల్గొన్నారు.

అన్నారెడ్డిపాళెంలో..

విడవలూరు : మండలంలోని అన్నారెడ్డిపాళెంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. తొలుత పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి పార్టీ జెండా ఎగురవేసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జెడ్పీటీసీ తుమ్మల లక్ష్మయ్య, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్లలో ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా పేదల గుండెల్లో సీఎం జగన్ చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. సర్పంచ్‌లు కవిత, ప్రవీణ్‌కుమార్, వినోద్, వైఎస్సార్ సీపీ నేతలు కరుణాకర్, రాజశేఖర్, మల్లి, సుధాకర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

హామీల అమలు ఘనత వైఎస్ జగన్‌దే

కోవూరు : మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని డీసీఎబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని మైథిలీ సెంటర్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి.పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్నివిధాలా అభివృద్ధి

ఇందుకూరుపేట : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీఎల్డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని కొత్తూరులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. తొలుత మండల పరిషత్ కార్యాలయం ఎదుట పార్టీ జెండాను ఆవిష్కరించి, శిలాఫలకాన్ని ప్రారంభించారు. పార్టీ నేతలు కైలాసం శ్రీనివాసులురెడ్డి, భీమవరపు వెంకటకృష్ణారెడ్డి, లేబూరు వెంకురెడ్డి, గూడూరు ప్రభాకర్‌రెడ్డి, ఈదూరు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



ముత్తుకూరు-3 సచివాలయంలో..



కొడవలూరు : నార్తురాజుపాళెంలో..



తోటపల్లిగూడూరు : పేడూరులో..



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : రేబాలలో..



విడవలూరు : అన్నారెడ్డిపాళెంలో..

పుస్తక పఠనం చాలా అవసరం



ముత్తుకూరు : మాట్లాడుతున్న ఎంఈఓ

ముత్తుకూరు : విద్యార్థులు పుస్తక పఠనం అలవరుచుకోవాలని, దీని వల్ల మేధోశక్తి పెరుగుతుందని ఎంఈఓ హేమసుందరరావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈపూరు వెంకన్నపాళెం హైస్కూల్‌లో మంగళవారం 'రీడింగ్ హ్యాబిట్స్' అనే అంశంపై వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు అలహరిబాబు ప్రసంగిస్తూ, మంచి పుస్తకం మంచి స్నేహితుడితో సమానమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

విడవలూరు : స్థానిక లైబ్రరీలో గ్రంథాలయ వారోత్సవాలతో పాటు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. తొలుత జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి లైబ్రేరియన్ టి.నిరూప నివాళులర్పించారు. సర్పంచ్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, జెడ్పీ స్కూల్ లైబ్రేరియన్ వాణి పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభం

మనుబోలు : 56వ గ్రంథాలయ వారోత్సవాలు మనుబోలు గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథాలయాధికారి వి.అరుణ్ కుమార్ వారోత్సవాలను ప్రారంభించి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మనుబోలు మెయిన్, అంబేడ్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు ఎం.రమాదేవి, జి.అనిత, అంగన్‌వాడీలు ఎం.విజయలక్ష్మి, జి.నిర్మల పాల్గొన్నారు.



విడవలూరు గ్రంథాలయంలో..

విజ్ఞాన నిలయాలు గ్రంథాలయాలు

కొడవలూరు : గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు అని విజయ డెయిరీ డైరెక్టర్ ఇసనాక సునీల్ రెడ్డి అన్నారు. మండలంలోని యల్లాయపాళెం శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రతిఒక్కరూ గ్రంథాలయానికి వెళ్లడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి, నేతలు సీహెచ్.యుగంధర్‌రెడ్డి, ఎ.ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడవలూరులో..

కొడవలూరు గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గ్రంథాలయాల ఆవశ్యకతను తెలుపుతూ మంగళవారం గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ కె.రాజేశ్వరి, రిటైర్డ్ టీచర్ వెంకయ్య పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

కోవూరు : ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి అన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ త్వరలో ఈ గ్రంథాలయానికి సంబంధించి రూ.40 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మనుబోలు గ్రంథాలయంలో..



కొడవలూరులో గ్రంథాలయ వారోత్సవ ర్యాలీ



కోవూరు : మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి

ఎస్టీల గృహ నిర్మాణానికి అదనపు నిధులు



ఎస్టీ మహిళకు రూ.15 వేల చెక్కును అందజేస్తున్న మంత్రి కాకాణి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : నిరుపేదలైన గిరిజనులు పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అందజేస్తున్న రూ.1.80 లక్షలతో పాటు అదనంగా సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి రూ.15 వేలు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. పొదలకూరు ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో 53 మంది ఎస్టీ లబ్ధిదారులకు మంగళవారం మంత్రి చేతులమీదుగా చెక్కులను అందజేశారు. 385 మంది మహిళలకు ఉచితంగా వంటగ్యాస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో నివసించేవారికి మాత్రమే ఇళ్లను నిర్మించి అందజేయాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు అందజేసిన నేపథ్యంలో పొదలకూరు మండలాన్ని నుడాలోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు వడ్డీలేని రుణం కింద మరో రూ.35 వేలు బ్యాంకు నుంచి అందజేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇల్లు నిర్మించుకునే ఎస్టీలకు అదనంగా రూ.15 వేలు అందజేస్తున్న నియోజకవర్గం సర్వేపల్లి ఒక్కటేనని తెలియజేశారు.

ప్రతి ఇంట్లో వంటగ్యాస్ ఉండాలి

ప్రతి ఇంట్లో వంట గ్యాస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కాకాణి తెలిపారు. ఈ నేపథ్యంలో 385 మందికి ఉచితంగా వంటగ్యాస్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.వీరవసంతరావు, ఎంపీడీఓ నగేష్‌కుమారి, హౌసింగ్ ఏఈ శివమోహన్, వైస్ ఎంపీపీలు వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, సోమా అరుణ, జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, సర్పంచ్ చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, ఎమ్పీటీసీలు జి.శ్రీనివాసులు, జి.లక్ష్మీకల్యాణి, నాయకులు అంజాద్, డి.విజయభాస్కర్‌రెడ్డి, వాసుదేవరావు పాల్గొన్నారు.

నందివాహనా.. నాగభూషణా



పొదలకూరు : కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

- శైవక్షేత్రాల్లో కార్తీక మాస పూజలు

పొదలకూరు : పట్టణంలోని కామాక్షి సమేత రామలింగేశ్వరస్వామి(శివాలయం) దేవస్థానంలో కార్తీక మాస పూజలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకుడు ప్రసాద్‌స్వామి ఆకాశ దీపాన్ని వెలిగించారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో ఆకాశదీపంలో నూనె పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి భక్తిప్రపత్తులను చాటుకున్నారు. పట్టణం నుంచే కాక చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు శివాలయానికి విచ్చేసి నందివాహనుడికి పూజలు జరిపి కార్తీక దీపాలు వెలిగించారు.

వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో..

పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్‌లో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక దీప మహోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకాశదీపాన్ని వెలిగించారు. మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో ప్రమిదలు వెలిగించారు.

- ఇందుకూరుపేట : మండలంలోని శివాలయాలు కార్తీక శోభ సంతరించుకున్నాయి. మైపాడు, గంగపట్నం, ముదివర్తిపాళెం, పల్లిపాడు, ఇందుకూరుపేట, కొత్తూరు గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు జరిపారు. మైపాడు బీచ్‌లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.



ఇందుకూరుపేట : వేణుగోపాలస్వామి ఆలయంలో ఆకాశ దీపోత్సవం

- కోవూరు : స్థానిక గాంధీపార్క్ సెంటర్‌లో ఉన్న కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో అర్చకుడు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో కార్తీక మాస పూజలు ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకాలంకరణ చేశారు. ఆలయ చైర్మన్ సురేష్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



వెంకటాచలం : సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థినులు



ఇందుకూరుపేట ఎంకేఆర్ ప్రభుత్వ పాఠశాలలో..

వెంకటాచలం : మండలంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గొలగమూడి వద్దనున్న మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల వసతిగృహంలో బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులకు పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ కొండల్‌రావు పాల్గొన్నారు.

ఇస్కపాళెంలో..

ఇస్కపాళెం ప్రాథమిక పాఠశాలలో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్(చెన్నై) వ్యవస్థాపకుడు పెళ్లూరు రవీంద్రరెడ్డి పంపిన రూ.30 వేల విలువ గల స్పోర్ట్స్ యూనిఫాంను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్‌బాబు చేతులు మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇటీవల తండ్రిని కోల్పోయిన పాఠశాల విద్యార్థిని పొన్నూరు చందనకు నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు రూ.5 వేల చెక్కును అందజేశారు.

నిడిగుంటపాళెంలో..

నిడిగుంటపాళెం జెడ్పీహెచ్‌ఎస్‌లో బాలల దినోత్సవం సందర్భంగా ఏపీజీబీ రీజినల్ మేనేజర్ మోహన్‌రెడ్డి, హెచ్‌ఎం సీహెచ్ చలపతి మొక్కలు నాటారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పూడిపర్తి జెడ్పీహెచ్ఎస్‌లో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ మనెమ్మ, పాల్గొన్నారు.

అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ముత్తుకూరు : అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణపట్నం హైస్కూల్‌లో, గోపాలపురంలోని అదాని వరల్డ్ స్కూల్‌లో మంగళవారం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడలు, పాటల పోటీలు నిర్వహించారు. విద్యార్థు లు తమ పుట్టిన రోజు నాడు ఒక మొక్క నాటి పర్యావరణానికి కృషి చేయాలని ప్రిన్సిపల్ పిలుపునిచ్చారు. అనంతరం వారిచే మొక్కలు నాటించారు.

ఎల్ఎస్‌పురంలో..

మనుబోలు : మండలంలోని ఎల్ఎస్‌పురం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య, ఎంఈఓ శేషాద్రివాసు విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఉపాధ్యాయులు రాజేంద్ర, రాణి, సురేష్, సుల్తానా, అనూరాధ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- ఇందుకూరుపేట : మండలంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందుకూరుపేటలోని ఎంకేఆర్ ప్రభుత్వ పాఠశాలలో నెహ్రూ జయంతి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే పల్లిపాడు గాంధీ ఆశ్రమంలో నెహ్రూ జయంతిని నిర్వహించారు.
- పొదలకూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు నివాళులర్పించారు. నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి ప్రిన్సిపల్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాహిద్ పాల్గొన్నారు.



ముత్తుకూరు : మొక్కలు నాటుతున్న చిన్నారులు



వెంకటాచలం : నిడిగుంటపాళెంలో బహుమతుల పంపిణీ



మనుబోలు : ఎల్ఎస్‌పురంలో..



వెంకటాచలం : ఇస్కపాళెం పాఠశాలలో స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ



పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..